# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 03-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:134 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## వివాహేతర సంబంధం..

రంగారెడ్డి జిల్లా, నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంధంగూడలో ఒక వ్యక్తి వివాహేతర సంబంధం పెట్టుకుని భార్యకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ప్రియురాలితో ఉన్న భర్తను భార్య దేహశుద్ధి చేసింది. భర్త వేణుకుమార్ తన ప్రియురాలితో ఉన్నాడని సమాచారం అందుకున్న భార్య, వెంటనే బంధువులతో కలిసి గంధంగూడకు చేరుకుంది.




### నాలుగు దశాబ్దాల డిమాండ్‌కు
# కార్యరూపం

## కొల్హాపూర్‌లో బాంబే హైకోర్టు ఐదో బెంచ్

- ఈ నెల 18 నుంచి సేవలు ప్రారంభించనున్న బెంచ్
- కొల్హాపూర్, సతారా, సాంగ్లి, సోలాపూర్, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాలకు న్యాయ సేవలు
- కక్షిదారులపై తగ్గనున్న భారం



దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఉన్న డిమాండ్‌ను నెరవేరుస్తూ మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో బాంబే హైకోర్టు ఐదో బెంచ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 18 నుంచి సర్క్యూట్ బెంచ్‌గా ఇది పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ధ్రువీకరించింది.ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ ప్రకటన చేస్తూ కొల్హాపూర్‌లోని ఈ సర్క్యూట్ బెంచ్ కొల్హాపూర్, సతారా, సాంగ్లి, సోలాపూర్, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాలకు న్యాయ సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కొత్త బెంచ్ ముంబైతో పాటు నాగ్‌పూర్, ఔరంగాబాద్, గోవాలోని ప్రస్తుత బెంచ్‌లతో చేరనుంది.ఈ బెంచ్ ఏర్పాటుతో పశ్చిమ మహారాష్ట్ర నుంచి న్యాయపరమైన కేసుల కోసం ముంబైకి వెళ్లే కక్షిదారులపై భారం తగ్గుతుంది. భవిష్యత్తులో ఈ బెంచ్ శాశ్వత బెంచ్‌గా మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ కూడా ఈ బెంచ్ ఏర్పాటుకు గతంలో మద్దతు తెలిపారు.

### ప్రగతి ఫలాలు నిరుపేదలకూ
# అందుతున్నాయి

## ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

- భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్..
- గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక
- ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,ఆగస్టు02,(నిజం చెపుతాం) భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు.

### గ్రామాల పేర్లలో
# కుల ప్రస్తావన

## గ్రామాల పేర్లలో కుల ప్రస్తావన

- దేశవ్యాప్తంగా కులసూచిక పేర్ల తొలగింపుపై ఎన్‌హెచ్ఆర్‌సి దృష్టి
- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ
- అవమానకరమైన పేర్లతో ఉన్న గ్రామాలు, వీధులపై నివేదికకు ఆదేశం
- రాజ్యాంగ విలువలకు ఈ పేర్లు విరుద్ధమని కమిషన్ స్పష్టీకరణ




న్యూఢిల్లీ,ఆగస్టు02,(నిజం చెపుతాం) దేశవ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు, వీధులకు ఉన్న కులసూచిక, అవమానకరమైన పేర్ల విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి పేర్లను కొనసాగించడం రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ, ఆత్మగౌరవ హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.గత నెలలో అందిన ఒక ఫిర్యాదును ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యుడు ప్రియాంక్ కనూంగో నేతృత్వంలోని ధర్మాసనం జూలై 28న పరిశీలించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా కుల వివక్షను ప్రతిబింబించేలా ఊర్ల పేర్లు ఉండటంపై ఫిర్యాదుదారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పేర్లు షెడ్యూల్డ్ కులాల ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని, సామాజిక వివక్షకు కారణమవుతున్నాయని కమిషన్ అభిప్రాయపడింది.

### ఏపీ డీఎస్సీ ఫైనల్ కీ
# విడుదల

## ఫైనల్ కీపై ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించడం లేదన్న డీఎస్సీ కన్వీనర్

- ఫైనల్ కీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్న డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి
- కీ కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసి లాగిన్ కావాలన్న కన్వీనర్




అమరావతి,ఆగస్టు02,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ ఫైనల్ కీ విడుదలైంది. అధికారిక వెబ్‌సైట్‌లో కీ అందుబాటులో ఉంచినట్లు డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి వెల్లడించారు. ఈ పరీక్షకు సంబంధించి ప్రాథమిక కీ విడుదల చేసిన అనంతరం అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు.ఈ అభ్యంతరాలను విషయ నిపుణుల బృందం క్షుణ్ణంగా పరిశీలించి తుది కీ రూపొందించినట్లు డీఎస్సీ కన్వీనర్ తెలిపారు. ఫైనల్ కీపై ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించబడవని ఆయన స్పష్టం చేశారు. కీ కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసి లాగిన్ అవ్వాలని సూచించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16,347 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం విదితమే. మొత్తం 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి రెండు సెషన్లలో పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరు కాగా, త్వరలో డీఎస్సీ ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది.

### 75 ఏళ్లు దాటిన వ్యక్తులు
# కుర్చీ వీడాలి

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మోదీని తప్పించాలని గతంలో వాజపేయి, ఇప్పుడు మోహన్ భాగవత్ ప్రయత్నించారు
- మోదీకికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతారని వ్యాఖ్య
- బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తామన్న రేవంత్ రెడ్డి
- రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారు

హైదరాబాద్,ఆగస్టు02,(నిజం చెపుతాం) 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ సూచించారని, అయితే మోదీ మాత్రం అందుకు సిద్ధంగా లేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజపేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారని ఆయన అన్నారు. కానీ అది వారి వల్ల కాలేదని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు.ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు దాటకుండా చూస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, జేడీఎస్, బీజేడీ, ఆర్జేడీ వంటి ఇతర పార్టీలన్నీ స్వాతంత్ర్యం తర్వాత పుట్టుకొచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ గెలిచినా, ఓడినా



ప్రజల్లోనే ఉంటుందని, కానీ ఇతర పార్టీలు గెలిస్తే కుర్చీలో, ఓడిపోతే ఇంట్లో ఉంటాయని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

### కొడుకు కోసం చిరుతతో
# పోరాటం..

- కేరళలో నిద్రిస్తున్న నాలుగేళ్ల బాలుడిపై చిరుతపులి దాడి
- బాలుడిని బయటకు లాక్కెళ్లేందుకు చిరుత ప్రయత్నం
- అరుపులు విని, ధైర్యంగా చిరుతను ఎదుర్కొన్న తండ్రి



హైదరాబాద్,ఆగస్టు02,(నిజం చెపుతాం) కన్న కొడుకు కోసం ఓ తండ్రి యముడితోనైనా పోరాడతాడు అంటారు. కేరళలో ఓ తండ్రి ఆ మాటలను నిజం చేస్తూ, ఏకంగా చిరుతపులితోనే పోరాడి తన బిడ్డ ప్రాణాలను కాపాడుకున్నాడు. ఈ ఉత్కంఠభరిత ఘటన మలక్కపార ప్రాంతంలో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.పూర్తి వివరాల్లోకి వెళితే... మలక్కపారలోని వీరన్‌కుడిలో బేబీ, రాధిక దంపతులు తమ నాలుగేళ్ల కుమారుడు రాహుల్‌తో కలిసి ఓ చిన్న గుడిసెలో నివసిస్తున్నారు. గురువారం తెల్లవారుజామున సుమారు 2:45 గంటల ప్రాంతంలో కుటుంబం గాఢ నిద్రలో ఉండగా, ఓ చిరుతపులి గుడిసెలోకి చొరబడింది. నిద్రిస్తున్న నాలుగేళ్ల రాహుల్‌ను నోట కరుచుకుని బయటకు లాక్కెళ్లేందుకు ప్రయత్నించింది.

### తెలుగు సినిమా మరోసారి
# మెరిసింది

## జాతీయ అవార్డ్ గ్రహీతలకు చిరంజీవి విషెస్

- జాతీయ చలనచిత్ర అవార్డుల్లో సత్తా చాటిన తెలుగు చిత్రాలు
- ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు
- భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయన్న చిరంజీవి



హైదరాబాద్,ఆగస్టు02,(నిజం చెపుతాం) నిన్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలనచిత్ర అవార్డుల్లో తెలుగు చిత్రాలు సత్తా చాటిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ పెట్టారు. "తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.

# బిడ్డకు తల్లిపాలను మించిన దివ్య ఔషధం మరొకటి లేదు

గరిడేపల్లి ఆగష్టు 2(నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలని పుట్టిన గంటలోపు ముర్రు ప్రాలు తాగించడం వలన బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం రోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు వయస్సు పూర్తయ్యేంతవరకు కూడా కేవలం తల్లిపాలన మాత్రమే తాగించాలని బిడ్డ కడుపులో ఉండగా తల్లి ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తింటే, తల్లి ఆరోగ్యంతో ఉండటంతో పాటు కడుపులోని బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. ప్రతి తల్లి కూడా తన బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చేంతవరకు కేవలం



తల్లి పాలను మాత్రమే తాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా గోవిందమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# కే.వి.కే గడ్డిపల్లిలో ప్రధానమంత్రి 20వ విడత పీ.ఎం.కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం

గరిడేపల్లి ఆగస్టు 2 (నిజం చెపుతాం) శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి లో 20 వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన యొక్క పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా కె.వి.కె లో గౌరవనీయ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం జరిగినట్లు సినియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జ్ డి. నరేష్ తెలిపారు. శనివారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్ లోని వారణాసి లో కిసాన్ సమ్మాన్ నిధి పథకం యొక్క పీఎం కిసాన్ 20 వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. దేశంలోని 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20,500 వేల కోట్లు జమ చేశారు. కాగా తెలంగాణకి చెందిన దాదాపు 30,48,742 లక్షలకుపైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. రూ.620.82 కోట్లకుపైగా నిధులు విడుదల అయ్యాయి అన్నారు. తదుపరి భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంట పై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానం లో భాగంగా వరితో పాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కేవీకే ఇంచార్జ్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డి.నరేష్ మాట్లాడుతూ కె.వి.కె లో జరిగే వివిధ కార్యక్రమాల గురించి, రైతులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాల గురించి కెవికెలో అందుబాటులో ఉండే వివిధ ఉత్పత్తులైన జీవన ఎరువులు, విత్తనాలు, కూరగాయల నారు, పండ్ల మొక్కలు, వర్మి కంపోస్ట్, అజోల్లా, గురించి తెలియజేశారు. రైతులు హానికరమైన పురుగుమందులు మరియు ఎరువులను వాడకుండా సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే. వి. కే శాస్త్రవేత్తలు సి. హేచ్.నరేష్, ఎ.కిరణ్, టి.మాధురి, డి.ఆదర్శ్, పి అక్షిత్, ఎన్.సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఎ.నరేష్, మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్ ఇఫ్కో కంపెనీ ఏరియా మేనేజర్, వెంకటేశ్వర్లు, రైతులు మరియు డీలర్స్ పాల్గొన్నారు.

# చదువు తో పాటు క్రీడాల్లోను రాణించాలి

**- ఝరి పునగూడ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ను సందర్శించిన డివిఏంసీ సభ్యులు ఐండ్ల శశికాంత్**

తలమడుగు ఆగస్టు 02 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : విద్యార్థుల కు బోధన పరమైన విషయం లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎస్సి ఎస్టీ అట్రాసిటీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఇండ్ల శశికాంత్ అన్నారు శనివారం తలమడుగు మండల కేంద్రం లోని ఝరి పునగూడ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ను ఐండ్ల శశికాంత్ సందర్శించారు అక్కడ గల విద్యార్థుల తో కలసి మాట్లాడడం జరిగింది అలాగే అక్కడ ఉన్నటువంటి సమస్యల గురించి విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నాడు విద్యార్థులకు సరైన సమయానికి మెనూ ప్రకారంగా రుచికరమైన భోజనం అందించాలని వార్డెన్ కు సూచించారు భోజన విషయంలో ఎటువంటి ఇబ్బందులు సమస్యలు తాలేత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కిచెన్ కు సంబందించిన పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం గా ఉంచాలని తెలిపారు ఏదైనా సమస్యలు తలెత్తుతే పిల్లల ఆరోగ్య విషయానికి



రాజి పడకుండా నాణ్యత గల ఆహారం అందించే విధంగా కృషి చెయ్యాలని మరియు పిల్లలకి చదువు తో పాటు ఫిజికల్ ఫిట్నెస్ వైపు కూడా ద్రుష్టి సారించాలని క్రీడల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచే విధంగా ప్రోత్సహించాలని ఫిజికల్ డైరెక్టర్ కోరారు అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు వీరి వెంట క్రాంతి కుమార్ హాస్టల్ వార్డెన్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న బెల్ట్ షాప్ లను వెంటనే తొలగించాలి

**- ఖండించిన సీపీఐ ఇచ్చోడ మండల ప్రధాన కార్యదర్శి కల్లెపేలీ గంగయ్య**

ఇచ్చోడ ఆగస్టు 02,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రం లోని స్థానిక సుభాష్ నగర్ వెళ్లే దారిలో ప్రవేటు స్కూల్ ల్లు, మరియు మీసేవ ఉన్న రద్దీ ప్రాతంలో బెల్ట్ షాప్ లు ఇదే రోడ్డు లో నిత్యం తిరిగే ప్రజలు బెల్ట్ షాప్ ల వల్లన తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి కళ్లపెల్లి గంగయ్య వేలేకరుల సమావేశం లో శనివారం మాట్లాడుతూ రద్దీగా ఉన్న సుభాష్ నగర్ వెళ్లే రోడ్డులో బెల్ట్ షాప్ లు తీసివేయాలని అధికారులు స్పందించి ఈ బెల్ట్ షాప్ లు వెంటనే తీసివేయాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు రాజేశ్వర్, భావన



నిర్మాణ కార్మిక సంఘం, సభ్యులు, నరేందర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నహిత కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ ఖేడ్ శాసన సభ్యులు డా సంజీవ్ రెడ్డి

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతి నిధి జులై 02 (నిజం చెపుతాం) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చా%శీ%ర్జి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కొనసాగుతున్న జనహిత పాదయాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని అనంతరం వారితో కలిసి అల్ప హారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు బెల్లయ్య నాయక్ , తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, వినోద్ పాటిల్, శివ రాథోడ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఒక్క కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**- నేర నిరోధంలో నయా శక్తి%-% సీసీ కెమెరాలు**
**- జిల్లాలోని ప్రజలందరూ మిషన్ గాంజా గస్తీ లో భాగస్వామ్యం అవ్వాలి**
**- నిర్మల్ పట్టణం లోని శ్రీనగర్ కాలనీ లో 30 సీసీ కెమెరాల ఏర్పాటులో జిల్లా ఎస్పీ.జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 02 (నిజం చెపుతాం)నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఈరోజు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరై, 30 సీసీ కెమెరాలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం హనుమాన్ మందిరం దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "సీసీ కెమెరాలు నేరాల నివారణకు ప్రధాన ఆయుధం. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. ప్రతి వీధి, ప్రతి మూలలో నిఘా పెంచేందుకు వీటి పాత్ర కీలకం. జిల్లాలో ఇప్పటికే ప్రజల సహకారంతో 10,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, ఇవన్నీ జియోట్యాగింగ్ ద్వారా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించాం." పట్టణం లోని ప్రధాన ప్రాంతాల పై సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్ఠం చేస్తాము. ఇప్పటికే పట్టణం లోని బస్టాండుల్లో,ఆలయాల వద్ద, మసీదుల వద్ద, మార్కెట్ ల వద్ద, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో మరియు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల నిఘా విస్తృతం చేశాము. భవిష్యత్తు లో కూడా ఇంకా సీసీ కెమెరాల నిఘాను కట్టుదిట్టం చేస్తాము అని తెలిపారు. ఈ మధ్యనే మీ అందరికీ తెలుసు జ్యూవెలరీ దొంగతనం మరియు షట్టర్ లిఫ్టింగ్ కేసు చేదన లో కెమెరాలు చాలా కీలక పాత్రను పోషించాయి,వీటి ద్వారా దొంగలను చాలా తొందరగా పట్టుకొని నేరస్థులకు శిక్ష పడేలా చేశాము, భవిష్యత్తులో ఎవరైనా



దొంగతనం చేయాలన్న వాళ్ళకి సిసి కెమెరాల వల్ల దొరికిపోతాము అనే భయం కలగాలి.ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఈ ప్రయత్నం పోలీసు-ప్రజల మధ్య నమ్మకాన్ని బలపరచే దిశగా ముందడుగు" అని అన్నారుదీంతో పాటు జిల్లాలో మిషన్ గాంజా గస్తీ కార్యక్రమంలో భాగంగా కాలనీలో మీ చుట్టూ పక్కన ఎవరైనా, ముఖ్యంగా యువత గంజాయి గాని, తెల్లకల్లు కి బానిస అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం శ్రీనగర్ కాలనీవాసులకు అభినందనలు తెలుపుతూ ఒకేసారి 30 కెమెరాలు ప్రారంభించడం చాలా గొప్పదనం అని వర్ణించారు.ఇదే స్ఫూర్తి తో భవిష్యత్తులో మరిన్ని కాలనీలు ఈ నమూనాను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొంత మంది శ్రీనగర్ కాలని వాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎస్పీ చేసే కార్యక్రమాలను ప్రస్తావించారు, రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా లేనటువంటి కొత్త కార్యక్రమాలయిన పోలీస్ అక్క, నారిశక్తి, శివంగి మహిళ 09 బృందం,మిషన్ గాంజా గస్తీ కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు సంజీవ్, సందీప్, అజయ్, మహిళ ఎస్ఐ శ్రావణి, ఇంకా ఇతర పోలీసు సిబ్బంది,కాలని అధ్యక్షులు భాను చందర్, ఇంకా పెద్ద ఎత్తులో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జగిత్యాల బస్ డిపోలో ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం

జగిత్యాల, ఆగస్టు 2 (నిజం చెపుతాం) జగిత్యాల్ డిపోలో ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి ప్రమాదాలు జరగకుండా సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు మద్యం తాగి బస్సును నడపకూడదు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి డ్యూటీకి వచ్చేటప్పుడు ఏకాగ్రతతో రావాలి వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కండక్టర్లు బస్సు రివర్స్ చూడకుంటే బస్సు తీయవద్దు అని చెప్పినారు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు అందరూ కృషి చేయాలని డి టి ఓ బద్రి నాయక్, ఎం వి ఐ రామారావు, ఎం వి ఐ ప్రమీల, ఏ ఎన్ వి ఐ షేక్ రియాజ్ మరియు డి ఎం కల్పన, ఏ ఈ ఎం కవిత, సేఫ్టీ వార్డెన్ ఎస్



జె రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించి డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చినారు

# జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల,ఆగస్టు 2 (నిజం చెపుతాం )జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఆగస్టు 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి



ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# మున్సిపాలిటీ లో రోజు రోజు కి 1/70 చట్టానికి విరుద్ధంగా భారీ బహుళ అంతస్థులు

**- భారీ వ్యాపార సముదాయ నిర్మాణాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి**
**- వెంటనే ఈ బహుళ అంతస్థుల నిర్మాణాలు నిలిపివేయాలి -**
**-ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరి శంకర**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం ద్వారా కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయినా మణుగూరు మండల పరిధిలో మణుగూరు మున్సిపాలిటీ గలదు. ఏంజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక ఆదివాసీ చట్టాలు అమలు లో ఉంటాయి. ఈ ఆదివాసీ మూలంగానే మణుగూరు మున్సిపాలిటీ అనేది తాత్కాలిక మున్సిపాలిటీగా కొనసాగుతూ ఉంది.మణుగూరు మండలం ఏజెన్సీ ప్రాంతం ఇక్కడ1/70 చట్టం అమల్లో ఉంది.కానీ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారి తో పాటు వివిధ ఏరియా లలో 1/70 చట్టానికి విరుద్ధంగా విచ్చలవిడిగా కొంతమంది గిరిజనేతరాలు బహుళ అంతస్థులు, భారీ వ్యాపార సముదయాలను నిర్మాణం చేస్తున్నారు.కానీ మున్సిపాలిటీ అధికారులు ఇక్కడ ఆదివాసీ చట్టాలను గిరిజనేతరుల చుట్టాలుగా మారుతున్నారు. ఇటీవలే కాలంలో మా ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో 2005 సమాచార హక్కు చట్టం ద్వారా మణుగూరు మున్సిపాలిటీలలో బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారికి ఏ ప్రాతిపదికిన అనుమతులు ఇస్తున్నారు మరియు ప్రభుత్వ ఉత్తర్వులు కానీ జీవో ఉన్న కానీ ఇవ్వగలరు అని మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం వారిని అడిగినచో మణుగూరు మున్సిపాలిటీ అధికార యంత్రాంగం వారు ఇచ్చిన సమాధానం మణుగూరు



మున్సిపాలిటీ ఏజెన్సీ ఏరియా వుంది. ఇక్కడ (1/70) చట్టం అమలో ఉంది ఇక్కడ ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు లేవు అని సమాధానం ఇచ్చినారు.మున్సిపాలిటీ అధికారులు బహుళ అంతస్థులకు బహుళ వ్యాపార సముదాయలకు అనుమతులు లేవు అంటున్నారు కానీ మణుగూరు మున్సిపాలిటీలో రోజు రోజు కి బహుళ అంతస్తులు నిర్మాణాలు భారీ వ్యాపార సముదాయలు ఎలా వెలుస్తున్నాయి. ఇది అధికారులు లోపమే,చట్టాన్ని అమలు చెయ్యడం లో అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నారు అని అన్నారు. కావున వెంటనే బహుళ అంతస్థుల నిర్మాణాలపై సమంధిచిన అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొవాలి అని మా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ద్వారా మున్సిపాలిటీ కమిషనర్ ని డిమాండ్ చెయ్యడం జరిగింది. 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్థుల నిర్మాణాలపై బహుళ వ్యాపార సముదాయలపై తగిన చర్యలు తీసుకోని వీటిని నిర్మూలనా చెయ్యాలి అని మున్సిపాలిటీ కమిషనర్ ని కోరడం కూడా జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వాగుబోయిన శ్రీను, జిల్లా మహిళనాయకులు చింతం చంద్రకళ మణుగూరు ప్రధాన కార్యదర్శి మడి రమేష్ ఉపా అధ్యక్షులు కొండ్రు నాగేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన ఎన్ఎస్పి కాలువ,ప్రభుత్వ డొంక

**- మీకు దిక్కున చోట చెప్పుకోమంటున్న అక్రమాదారుడు**

**- అధికారులు స్పందించి అందుబాటులోకి తీసుకురావాలంటున్న గ్రామస్తులు**



బోనకల్,ఆగస్టు 2,నిజం చెపుతాం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల ఆక్రమణకు గురైన ఎస్పీ కాలువ,ప్రభుత్వ డొంకను అధికారులు కలగజేసుకొని తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని మండల తాసిల్దార్ మద్దెల రమాదేవికి, ఇరిగేషన్ శాఖ అధికారులకు బాధిత రైతులు వినతిపత్రం అందజేశారు,ప్రభుత్వ డొంక (సర్వే నెంబర్ 61,62,102, 103మధ్య)30 మీటర్ల వెడల్పు గల డొంకను అదే గ్రామానికి చెందిన కిలారు వెంకటేశ్వర్లరావు తండ్రి పెద్ద అనంతయ్య ఆ డొంకను ఆక్రమించుకొని పది మీటర్లకు కుదించడం చేసినట్లు బాధిత రైతులు పేర్కొంటున్నారు.అంతేకాకుండా డొంక పక్కనే గల సర్వేనెంబర్ 58,61 లో సుమారు పది ఎకరాల వ్యవసాయ భూమికి నీటిని పోనివ్వకుండా కాలువను పూర్తిగా పూడ్చి వేయడంతో గత కొన్ని సంవత్సరాలుగా పంటలు పండించుకోవడంలేదని వాపోయారు,ఇదే విషయమై సదరు రైతులు కిలారి వెంకటేశ్వర రావుని ప్రశ్నించగా, కాలువ నా చేలో నుండి పోయింది ఇరువైపులా కూడా రోడ్డు లేకుండా చేస్తా అంటూ బెదిరిపులకు పాల్పడుతూ పొంతనలేని సమాధానం చెబుతూ అధికారులు నా చెప్పు చాతుల్లో ఉన్నారు అంటూ మీకు చేతనైంది చేసుకోండి అంటూ బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి ఆక్రమణకు గురైన డొంకను పూడ్చి వేసిన ఎన్ఎస్పీ కాలువను తిరిగి రైతులకు అందుబాటులోకి తేవాలని, లేకుంటే పంటలు ఎండిపోయిన తర్వాత తీసిన లాభ%శీ% లేదని వారు కోరుకుంటున్నారు.

# ఏటీసీ పోస్టల్ ఆవిష్కరణ

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏ టి సి పోస్టర్ ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమితి సింగారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఐటిఐ లో ఒక ఏటిసి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఏటీసీలో నేటి యువతకు కావలసిన ఆధునిక సాంకేతిక కోర్సులు ఏర్పాటు చేశారన్నారు. ఆ కోర్సులకు సంబంధించిన ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న టీ గెట్ లో భాగంగా యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏటీసీల్లో ఆధునిక సాంకేతిక శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ఇటువంటి అవకాశాలను నేటి యువత సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి శ్రీనివాసరావు, మణుగూరు ప్రభుత్వ ఐటి ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి రవి, ఏటీవోలు ఎం శ్రీనివాసరావు జి వి కృష్ణారావు ఏ నరసయ్య, శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరినాకి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు అంటేనే కాంగ్రెస్”

**- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరుదయాకర్ రెడ్డి**

**- వివిధ పార్టీల నుంచి గొల్లగూడెం కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు**



పాలేరు, ఆగస్టు 02 (నిజం చెపుతాం న్యూస్ )పాలేరు అంటేనే కాంగ్రెస్. ఈ నేల ఎప్పటినుంచో ప్రజాస్వామ్య పక్షాన నిలిచింది. ప్రజల గుండెల్లో ఎప్పటికీ కాంగ్రెస్‌కే స్థానం ఉంటుంది” అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారుశుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు గొల్లగూడెం ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాదాపు 50 కుటుంబాలు ఈ చేరికలో భాగమయ్యాయి. కొత్తగా వచ్చిన వారికి కండువా కప్పి దయాకర్ రెడ్డి ఆహ్వానం పలికారు. “కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఈ చేరికలకు ప్రేరణ” అని ఆయన పేర్కొన్నారు పార్టీలో చేరిన వారిలో తిప్పట్ల శ్రీను, సారిక నాగరాజు, తాళ్ళ భద్రం, బట్టు సత్యనారాయణ, బొడ్డు సైదులు, నర్రా సతీష్, మోదల కోటయ్య, నర్రా వేణు, చీర్లా నాగరాజు, ఏనుగు చెమ్మా రెడ్డి, తలసాని గణేష్, బండపల్లి గవాస్కర్, షేక్ గౌస్ తదితరులు ఉన్నారు.ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షుడు మలాది మల్లయ్య, కార్యదర్శి సత్తి యాకయ్య, నాయకులు కుర్రి హస్సేన్, గంగుల గోపి, పల్లెబోయిన వీరబాబు, బోయిన నాగరాజు ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కొత్తగా వచ్చిన వారిని స్వాగతించారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్నీ విజయవంతం చెయ్యండి

**- ప్రతి ఆదివాసీ గుడాల్లో, రాయి సెంటర్ లలో పండగల జరుపుకోవాలని పిలుపు**



ఇచ్చోడ ఆగస్టు 02(నిజం చెపుతాం న్యూస్)ఈనెల 09వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్నీ పురస్కరించుకొని ఆసిఫాబాద్ లో భారీ ర్యాలీ భహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు తెలిపారు.దింట్లో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని, అన్ని ఆదివాసీ తెగలు, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొని సభ ను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.అదే విధంగా ఉట్నూర్, ఆదిలాబాద్ జిల్లా లో ని ప్రతిఆదివాసీ గుడాల్లో రాయి సెంటర్ లలో ఆదివాసీ దినోత్సవన్నీ ఘనంగా జరుపుకోవాలని సూచించారు.ఆదివాసీ ల సంస్కృతి సంప్రదాయలను కాపాడుకుంటూ ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. మీడియా సమావేశంలో రాజ్ గోండ్ సేవ సమితి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు, కుంర శ్యామ్ రావు, జంగు పటేల్, శేష్ రావు, శ్యామ్ రావు, సునీల్, రాజు, ఉపేందర్, హన్ను పటేల్, కోరేంగా విజయ్, మనోహర్, మారుతీ, మాణిక్ రావు, సూర్యబాన్, చిత్రు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా చౌక్ లో ఓబీసీ మోర్చా అధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన పంజాల శ్రవణ్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 3 ( నిజం చెబుతాం )కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది. ఈ డిక్లరేషన్‌లో భాగంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, అలాగే విద్యా, ఉద్యోగాల్లో కూడా అదే స్థాయిలో రిజర్వేషన్లు ఉంటాయని ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీ పాలనలో బీసీ రిజర్వేషన్లు 23 శాతానికి పడిపోయినప్పుడు, పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు చూసింది తప్ప రిజర్వేషన్లపై న్యాయం చేయలేదు. బీసీల కళ్లల్లో మట్టికొట్టింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి అబద్ధాలతో కాలం గడిపే ప్రయత్నం చేస్తున్నాడు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంలో మొసలికన్నీళ్లు కారుస్తున్నాడు. ఆయన ఇప్పటికే ఓటమిని అంగీకరించిండు. రేవంత్ రెడ్డి సర్కారును నిలదీయగల సత్తా బిజెపికి మాత్రమే ఉంది. అందుకే ఈ మహాధర్నా చేపట్టడం జరిగింది.2023 ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రైతు, యువ, మహిళా డిక్లరేషన్ల పేరిట 6 గ్యారంటీలు, 66 హామీలు ఇచ్చాడు.ఆ సమయంలోనే బిజెపి తరఫున నేను ప్రశ్నించాను. నీ పార్టీ దేశాన్ని 55 ఏళ్ల పాటు పాలించిన పార్టీ. అయితే ఈ హామీలన్నీ సాధ్యమవుతాయా? లేకుంటే ఇవి ప్రజలను మోసం చేయడానికేనా అని అడిగాను. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదు, మడమ తిప్పదని అన్నాడు. అయితే ఆరు నెలల్లో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన మాట ఏమైంది? బీసీలు మళ్ళీ మోసపోయామనే భావనలో ఉన్నారు. రేవంత్ రెడ్డి నిజ స్వరూపం బట్టబయలైంది బీసీలు ఆయనకు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు బీసీ విద్యార్థులకు ప్రొఫెషనల్ కోర్సుల్లో ఆదాయం రూ. 3 లక్షల లోపుంటే పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తామని హామీ ఇచ్చారు. అది ఇవ్వకపోగా, గత బీఆర్ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను కూడా ఈ ప్రభుత్వం విడుదల చేయలేదు. ఈ కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది బీసీ యువతకు రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పారు ఎంత మందికి ఇచ్చారో చెప్పలేదు. కల్లుగీత, మత్స్యకార, రజక ఫెడరేషన్లకు రూ. 10 లక్షల చొప్పున ఇస్తామని చెప్పారు.. వాస్తవం కాదా..రూ. 2 వేల పెన్షన్‌ను రూ. 4 వేలకి, ఆపై రూ. 6 వేలకి పెంచుతామని చెప్పారు. ఇప్పటివరకు ఇవ్వలేదు.ప్రతి నెలా ఉద్యోగులకు తొలివారం జీతం పడినట్లే టంచనుగా అకౌంట్లలో మహిళల రూ. 2,500 వేస్తామని హామీ ఇచ్చారు. అమలు కాలేదురైతు భరోసా కింద రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, ఆటో డ్రైవర్లకు రూ. 12 వేలు ఇస్తామని చెప్పిన హామీలు అమలుకాలేదు బీసీ గణాంకాల కోసం బూసాని వెంకటేశ్వరరావు కమిషన్ వేసినట్టు చెబుతున్నా, ఇది స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధారంగా నిర్వహించబడింది. మరి చట్టబద్ధత ఏది? రిజర్వేషన్ల విషయంలో తమిళనాడు ఆదర్శం. ఆ రాష్ట్రం 21 మంది ఐఏఎస్ అధికారులతో కమిషన్ వేసి, ఆర్టికల్ 340 ప్రకారం, కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952 ప్రకారంగా చట్టబద్ధతతో లెక్కలు తీసి, షెడ్యూల్–9లో చేర్చించింది. సహాని వర్సెస్ యూనియన్ గవర్నమెంట్, కుమార్ వర్సెస్ బిహార్, కృష్ణారావు వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో కోర్టుల తీర్పులు చదవాలని రేవంత్ రెడ్డికి సూచిస్తున్నా బిజెపి దేశానికి మొట్టమొదటి ఓబీసీ ప్రధానమంత్రిని అందించింది. 27 మంది ఓబీసీ మంత్రులను కేంద్ర కేబినెట్లో ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని చెబితే... నువ్వే ప్రజల్లో చులకనవుతావు.కాంగ్రెస్ పార్టీకి నిజాయితీ లేదు ఇంద్ర పార్క్ వద్ద బిసి ల 42% శాతం రిజర్వేషన్స్ కొరకు ధర్నాలు పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఆర్ కృష్ణయ్య రాజ్య సభ సభ్యులు,ఎంపీ ఈటల రాజేందర్, బుర్ర నర్సయ్య గౌడ్ తుల వీరేందర్ గౌడ్, ఎండల లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్యే భరత్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ రాజ భూపాల్ గౌడ్ బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్, వెంకటేష్ గౌడ్,పటేల్ వెంకటేష్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ రాష్ట్ర కన్వీనర్, గీతా సెల్ కో కన్వీనర్ కిరణ్ గౌడ్ కృష్ణ గౌడ్ మీరయ్య నరేష్ వాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కోనాయి గూడెం గ్రామపంచాయతీకి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు

**- పంచాయతీరాజ్ ఏ.ఈ. ప్రసాద్**



పాలేరు, ఆగస్టు 02 ( నిజం చెపుతాం న్యూస్)కొనయిగూడెం గ్రామపంచాయతీలో రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో గ్రామానికి రూ.21. లక్షల నిధులతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరు చేసిన పనులను పంచాయతి రాజ్ ఏ.ఈ. ప్రసాద్, కార్యదర్శి బైరం దినేష్ కుమార్, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తురక పాపయ్య, పెంటమల్ల పుల్లమ్మ, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి, అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాస్, పాకనాటి కన్నా రెడ్డి , మేకల వెంకటేశ్వర్లు, నాయకులు కొమ్మినేని విజయబాబు, మేకల అర్జున, ఆనం వెంకట్ రెడ్డి , చింతమల్ల వెంకటరమణ , పి మాధవి , తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే కార్పొరేటర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 3 (నిజం చెపుతాం) రామంతపూర్ డివిజన్‌లోని వెంకట్ సాయి నగర్, సత్యా నగర్, రామ్ శంకర్ నగర్‌లలో శివరేజ్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని, కోటి రూపాయల నిధులతో శివరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. తమ వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా శివరేజ్ లైన్ సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామంతపూర్ బాగాయత్ ప్రాంత ప్రజలు, ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కృషి ఎంతో ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ, ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయనీ, వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు గడ్డం సాయి కుమార్ బి ఆర్ ఎస్ ప పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బోసాని పవన్ ,ముత్తినేని జగదీష్, రేవు నరసింహ, సంతోష్ గుప్తా, కుమార్ స్వామి, నారాయణదాసు, వేముల తిరుపతయ్య, పడిగం నాగేష్, అల్లాడి నిరంజన్, కల్మకల లింగం, బద్రీనాథ్, ఇలిటం నరసింహారెడ్డి, తమ్మలి రవి, పర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



హుజూర్ నగర్ ఆగస్టు 2 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలో 19 వార్డు లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులను లిటి.పి.సి.సి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా,మాజీ వార్డు కౌన్సిలర్ శ్రీమతి అట్లూరి హరిబాబు మంజుల లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియతమ నేత అభివృద్ధి ప్రదాత పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులుఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో, పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత మంత్రి ఉత్తమదైనని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నమని,మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని అన్నారుగత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందగతంలో టిఆర్ఎసప్రభుత్వం ఇచ్చిన దొడ్డిబియ్యం దుర్వినియోగం చరిత్రలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పథకం తెలంగాణలో అవుతుందిప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం,అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని అన్నారు హుజూర్ నగర్ మండలానికి 3000 నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని అన్నారుప్రజా ప్రభుత్వం పేదల కోసం రేషన్ కార్డులు పంపిణీతో పాటు వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేబడుతున్నారాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేశాంఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని వారన్నారు కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5లక్షల రూపాయల నుండి 10 లక్షల ప్రభుత్వం పెంచింది అని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల్లో ఉన్న జక్కుల మల్లయ్య, బెల్లంకొండ వెంకటనారాయణ,సమ్మెట సుబ్బరాజు,కోల మట్టయ్య, బొడ్డు గోవిందరావు,ముషం సత్యనారాయణ పి రామ్మూర్తి,చెన్నం శ్రీనివాస్ గంజి శివ,ఎస్కే ముస్తఫా ఎస్.కె మోహిన్ ,లబ్ధిదారులు లక్కం వసంత,భవ్య శ్రీ,రెహమత్ బేగం, అనితఈశ్వరి,వెంకట నరసమ్మ లింగమ్మ,పద్మ,కరీమా,యశోద,గీత శిరీషతదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన నిజాంసాగర్ మండల అధ్యక్షులు మల్లికార్జున్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ ఆగస్టు 02 నిజాంసాగర్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సహాయంతో శనివారం రోజున నిజాంసాగర్ మండల అధ్యక్షులు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు మరియు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు పల్లికి చెందిన లబ్ధిదారులు వంచ ప్రియాంక గారికి మరియు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జగన్ రమేష్ గౌడ్ జైపాల్ రెడ్డి కురుమ మల్లయ్య కిరణ్ గైని లక్ష్మణ్ కురుమ నరసింహులు వీరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 3 (నిజం చెబుతాం)విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం రామంతపూర్ లోని స్ఫూర్తి ఉ మెన్స్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ సురేష్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కంచర్ల సోమిరెడ్డి, పిల్లి నాగరాజు, గుడి మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూల్ బస్సులు ప్రాణాలు తీస్తూనే ఉంటాయా..?

శేరిలింగంపల్లి, ఆగష్టు 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈ మధ్యకాలంలో ప్రైవేట్ స్కూల్ బస్సులకు బలైతున్న ప్రజలు రోజు రోజు పెరుగుతూనే ఉన్నారు దీనికి కారణం ఎవరు అంటారు ? ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు తను చేసే తొందరపాటు వల్ల నిండు భవిష్యత్తు ఉన్న జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణం విలువ తెలిసే మీరు బస్సు తోలుతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మిమ్మల్ని నమ్మి తమ తల్లిదండ్రులు ఇంతమంది చిన్నారుల జీవితాలు మీ చేతిలో పెడుతుంటే మీరు మాత్రం ఏం పట్టనట్టు యవారిస్తున్నారు ఇది ఎంతవరకు న్యాయమని ప్రైవేట్ యాజమాన్యం ప్రశ్నిస్తున్నాము. ఒక ఐదు నిమిషాలు మెల్లగా పోతే ఎవరికీ ఏ నష్టం పాటివ్వదుగా ప్రైవేట్ బస్సు డ్రైవర్లు చెలరేగిపోతున్న పలు ఏరియాలో బాచుపల్లి, మియాపూర్,అల్విన్ సర్కిల్, శ్రీరామ్నగర్,కొండాపూర్, మసిద్బండ ఈ ప్రాంతాలలో ప్రైవేట్ బస్సు డ్రైవర్లు రెచ్చిపోతున్నారు ఉదయం 7 గంటల నుండి 9, 10 గంటల వరకు ప్రైవేట్ బస్సు డ్రైవర్లు అదేదో రేసింగ్ అన్నట్టుగా స్పీడ్ గా రాంగ్ రూట్లో వెళ్తున్నారు వాహనాలకి గుద్దుతామని చిన్న జ్ఞానం కూడా లేకుండా నడుపుతున్నారు. ప్రైవేట్ యాజమాన్యం స్కూల్ బస్సులు గాని కాలేజీ బస్సులు గాని అవి కండిషన్లో ఉ న్నాయా లేవా బ్రేకులు పడుతున్నాయా లేవా అని నెలకొకసారి అన్నా అవిటిని సర్వీసింగ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము. కొద్దిగా ఈ ప్రభుత్వం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై దృష్టి పెట్టాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. ఈరోజు బాలలే రేపటి దేశానికి పౌరులు అన్న మాట నిజం చేయగలరని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.




# భవన నిర్మాణ సంఘం తరపున కోటి కార్మికుడికి ఆర్థిక సాయం

కేశంపేట ఆగస్టు 2 (నిజం చెపుతాం)కేశంపేట మండలం పరిధిలో తురకలపల్లి రాములు భవన నిర్మాణం చేస్తుండగా అదుపుతప్పి కింద పడడం జరిగింది, కేశంపేట మండలం భవనిర్మాణ సంఘం అధ్యక్షులు పిల్లి రామస్వామి ఆధ్వర్యంలో రాములు కు 10.000ఆర్థిక సాయం అందజేయడం జరిగింది, తోటి కార్మికుడికిఆర్థిక సాయం చేసినందుకు రాములు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు, రామస్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ సంఘం తరఫున ఎవరికి ఏ ఆపద వచ్చినా ఇదేవిధంగా సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల నర్వ గ్రామ మేస్త్రి సంఘం అధ్యక్షులు రావి చెట్టు నర్సింలు భానూరు అంజయ్య ,కొండా రెడ్డి పల్లి ఆంధ్ర శీను, లే మామిడి శ్రీరాములుశాలము నరసింహ చౌవులపల్లి, తురకలపల్లి ఎస్ రాములుపాల్గొన్నారు.




# పల్లె బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కేశంపేట ఆగస్టు 2 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలో నికొండారెడ్డిపల్లి గ్రామంలో పల్లె బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎస్వీఎస్ వారి వైద్య బృందం సౌజన్యంతో ఈ రోజు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది వైద్యులు 18 మంది గ్రామానికి వచ్చి గ్రామంలోని 300 మంది ప్రజలకు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పల్లె బ్రదర్స్ పల్లె బాలేశ్వర్ పసుల లింగం సూరం శ్రీనివాస్ ఆకుల నాగయ్య కృష్ణయ్య గౌడ్ బుర్రి మల్లేష్ గౌడ్ రామోజీ కేతరపల్లి శంకరయ్య వట్టెల మల్లయ్య వట్టెల మల్లేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన పల్లె బ్రదర్స్ కు ఎస్వీఎస్ డాక్టర్స్ బృందానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు



# మాసబ్ ట్యాంక్ జేఎన్టీయూ ఫైనాన్సు కాలేజీలో మూడు రోజులపాటు ఆర్ట్స్ ఎగ్జిబిషన్...

**- ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ...**

గండిపేట్, ఆగస్టు 02 (నిజం చెపుతాం): ప్రకృతి దృశ్యాలను తమ చిత్రాల లో బంధించి అత్యంత మనోహరమైన చిత్రాలను రూపొందించడం గొప్ప విషయం అని రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ అన్నారు. శుక్రవారం మాసబ్ ట్యాంక్ జేఎన్టీయూ ఫైనాన్సు కాలేజీలోని నెహ్రూ ఆర్ట్స్ గ్యాలరీలో శిరి పెయింటింగ్ ఇన్స్టిట్యూట్, ఆర్టిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 25 మంది చిత్రకారులు తమ తమ వర్ణ చిత్రాలను ప్రదర్శనకు పెట్టిన ఎగ్జిబిషన్లో ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి దృశ్యాలను చిత్రీకరించడం, ఈ చిత్రాలను వెలికి తీసి ప్రజలకు తెలియపరచడం మరింత గొప్ప విషయమని తెలిపారు. ప్రజలకు తెలిపేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతో అవసరమని అందుకోసం శిరి పెయింటింగ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ స్వామి, శివకుమారి ని వారు అభినందించారు. ఈ ప్రదర్శన మూడు రోజులపాటు కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జే ఎన్ ఏ ఎఫ్ ఏ యు ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ఆనందరావు, డాక్టర్ ప్రీతి సంయుక్త లు తోపాటు పలువురు చిత్రకారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం.

శేరిలింగంపల్లి, ఆగష్టు 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ సీనియర్ నాయకుడు మారబోయిన అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పాలనలో తప్పులు చేసే వారిని అధికారం నుండి దించడంలో కమ్యూనిస్టులు ముందుంటారు. అందుకే తప్పులు జరగకుండా పాలన అందించాలని నేను అనుకుంటున్నాను. జర్నలిజం ముసుగులో అరాచకాలు చేసే వారిని పక్కన పెట్టాలి. భవిష్యత్తులోనూ కాంగ్రెస్ – కమ్యూనిస్టు సహకారం అవసరముంటుంది అని చెప్పుకోచ్చారు.



# హిందూ సేవా సమాజ్ ఆధ్వర్యంలో కవాడి యాత్ర...

గండిపేట, ఆగస్టు02 (నిజం చెపుతాం): హిందూ సేవ సమాజ్ ఆధ్వర్యంలో కవాడియాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ యాత్ర ప్రతినిధి శోభారాణి పాండే తెలిపారు. సోమవారం 4 వ తేదిన ఉదయం 8:30 గంటలకు లంగర్ హౌజ్ ప్రశాంత్ నగర్ సాయి బాబా గుడి వద్ద నుండి కవాడి యాత్ర మచిలేశ్వర్ టెంపుల్ వరకు సుమారు 500 మందితో కొనసాగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా కవాడి యాత్ర అనుమతి కోసం లంగర్ హౌజ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణకు శనివారం శుభ పాండే తో పాటు చంటి బాబు, శ్రీకాంత్, కిరణ్ లత, రాణి తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.



# విజయవంత మైన యోగ విజ్ఞాన శిబిరం

మాడ్గుల, ఆగష్టు 02(నిజం చెపుతాం): మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవురుపల్లి యందు సంస్కార వికాస సాధన – యోగ విజ్ఞాన శిబిరం 5వ రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల ఇన్ ఛార్జి విద్యాధికారి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ నాయక్,ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం ఫౌండేషన్ ఎడ్మ మాధవరెడ్డి, బట్టు నర్సిరెడ్డి, అనంతరెడ్డి, జిహెచ్ఎం శంకరయ్య,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ స్కూల్ మ్యానేజ్ మెంట్ అసోసియేషన్ ఎన్నిక.

శేరిలింగంపల్లి, ఆగష్టు 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :– శేరిలింగంపల్లి మండల ప్రవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ సమావేశం రాయదుర్గం ( దర్గా ) నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కరస్పాండేట్స్ అందరు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకుని శేరిలింగంపల్లి శాఖ బడ్జెట్ స్కూల్స్ మ్యానేజ్ మెంట్ అసోసియేషన్ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. శేరిలింగంపల్లి అధ్యక్షులు గా నిజాం అలీఖాన్, జనరల్ సెక్రటరీ గా వెంకటేష్, ట్రెజరర్ గా హిమబిందు లు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా బడ్జెట్ స్కూల్స్ మ్యానేజ్ మెంట్ రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్ రావు, జిల్లా అధ్యక్షులు నారాయణ రెడ్డి, ట్రెజరర్ మహేందర్ లు హాజరయ్యారు.



# గ్రామాలలో ఎక్కడ చెత్త అక్కడే

**- సైడ్ డ్రైనేజీలలో బ్లీచింగ్ వేయకపోవడంతో కంపు కొడుతున్న వైనం**
**- చెత్త బండి రాకపోవడంతో దుర్వాసనతో అల్లాడుతున్న ముష్టికుంట్ల గ్రామ ప్రజలు**
**- పంచాయతీ పాలకవర్గం లేకపోవడంతో గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని అల్లాడుతున్న గ్రామ ప్రజలు**
**- కథ ప్రభుత్వం లో గ్రామ పంచాయతీలు కలకల**
**- ప్రస్తుత ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలు విలవిల**



బోనకల్, ఆగస్టు 2 నిజం చెపుతాం బోనకల్ మండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామాలు గ్రామపంచాయతీ పాలకవర్గం లేక ఎక్కడ సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయి. గ్రామంలో చెత్త బండి తిరగకపోవడంతో ఇళ్లల్లో ఉన్న చెత్త ఇంట్లోనే ఉండడంతో దుర్వాసనతో అల్లాడుతున్నామని ముష్టికుంట్ల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే సైడ్ డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి నీళ్లు నిలువ ఉండి మురికి దుర్వాసన వల్ల దోమలు తయారయ్యి విష జ్వరాలు వస్తున్నాయని ఆ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.అధికారులను సంప్రదిస్తే పంచాయతీకి ప్రభుత్వం నుండి సరైన నిధులు లేక ఏ పని చేయలేకపోతున్నామని చెత్త ట్రాక్టర్ లో డీజిల్ లేక గ్రామంలో తిప్ప లేకపోతున్నామని అలాగే మురికి కాలువలలో చల్లడానికి బ్లీచింగ్ సైతం లేదని అధికారులు తెలుపుతున్న ఆ గ్రామ ప్రజలు చెప్పారు. గత ప్రభుత్వంలో పంచాయతీ కి సరైన సమయానికి నిధులు వచ్చేయని ఆ నిధులతో గ్రామాలలో పారిశుద్ధ్య పనులు సరైన సమయానికి జరిగేవని , ప్రతిరోజు చెత్త ట్రాక్టర్ వచ్చేదని, సైడ్ డ్రైనేజీలలో కూడుకుతీత కార్యక్రమాలు ఉండేవని, అలా గత ప్రభుత్వం హయాంలో గ్రామాలన్ని పచ్చగా కళకళలాడుతూ ఎంతో శుభ్రంగా ఉండేవని ముష్టికుంట్ల గ్రామ ప్రజలు తెలియజేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోగా పంచాయతీకి రావలసింది ఇవ్వకపోవడంతో గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించి పంచాయతీకి రావాల్సిన నిధులు సక్రమంగా వచ్చినట్లయితే గ్రామాలు మరల పరిశుభ్రంగా ఉంటాయని ప్రజలు కోరుతున్నారు.

# ఓబీసీలకు న్యాయం చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నిరసన

**- ఇందిరా పార్క్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా.**



ఆలేరు ఆగస్టు 2 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ శ్రేణులు,కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను నిర్వీర్యం చేయడం,ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కపట నాటకాలు ఆడుతోందని నిరసిస్తూ,బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ,జిల్లా కౌన్సిలర్ నెంబర్ వడ్డేమాన్ నరేందర్,ఆలేరు మండల మరియు పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎలగల వెంకటేష్,శ్వేతత్వం అమరేందర్,మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.నేతలు మాట్లాడుతూ,బీసీలకు న్యాయం జరగకుండా ప్రభుత్వం వంచనాత్మక వైఖరిని అవలంబిస్తోందని, హక్కుల సాధన కోసం బీజేపీ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తుందన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంతాలకు నిరంతర విద్యుత్





**- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 02 (నిజం చెపుతాం) శనివారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెలటూరు గ్రామంలో రూ.2.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫారుకి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి సైతం ఉన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనీ ప్రతి మారుమూల ప్రాంతానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ ఇవ్వటమే ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఇందులో భాగంగానే నేడు మారుమూల గ్రామమైన చిన్నంబావి వెలటూర్ గ్రామంలో ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. దీనితో పాటు పానగల్ మండల పరిధిలో రూ. 49.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి, పానగర్ మండలం జమ్మాపూర్ గ్రామంలో రూ. 2.02 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి నేడు కొల్లాపూర్ లో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. పానగల్ మండలంలో 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభిస్తే అక్కడి నుండి కొత్తగా మరో (15)33/11 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుసంధానం చేయవచ్చన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు మండలంలోని మైలారం, మాచుపల్లి, పస్పుల, పెద్దకొత్తపల్లి మండల పరిధిలో వెన్నంచర్ల, మరికల్ గ్రామాలకు సంబంధించిన మరో 4 సబ్ స్టేషన్లకు కొల్లాపూర్ లో శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వెలటూర్ గ్రామంలో రూ. 2.2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ ద్వారా 3 ఫీడర్ల తో 950 బోరుబావులు, 600 డొమెస్టిక్ కనెక్షన్లు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. మూడు ఫీడర్ల కింద 6 గ్రామాలు వెలటూర్, చిన్న మహదేవ్, అయ్యవారిపల్లి, కాలురు, వెంకటంపల్లి, సోలీపూర్ గ్రామాలకు మూడు ఫేజ్ ల నాణ్యమైన విద్యుతు అందనుంది. ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఇంచార్జి సుబ్రమణ్యం, టి.జి.ఎస్.పి.డి.సిఎల్ ఎస్. ఈ యు. బాలస్వామి, డి. ఈ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, జూపల్లి అరుణ్, రాజేంద్ర ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిభీరం





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 02(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శనివారం రోజున స్థానిక కేంద్ర ప్రభుత్వ కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు రోటరీ క్లబ్ అధ్యక్షులు పలుగుల ఆగేశ్వర రావు ఆధ్వర్యంలో కంటి మరియు దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 1000 మొక్కలు కేంద్రీయ విద్యాలయ ఆవరణలో నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం మాట్లాడుతూ...25 సంవత్సరాలుగా భువనగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు విమగ్నమై వైద్య,విద్య మంచినీటి రంగాలలో చేసిన కృషిని అభినందించారు. ముందు ముందు చేపట్టే కార్యక్రమాల్లో తమ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ,కోశాధికారి ఇటిక్యాల దేవేంద్ర చారి,మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్,ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ హనుమంత్ రెడ్డి, గడ్డం జాన ప్రకాష్ రెడ్డి, బాలేశ్వర్ నర్సింగరావు, మాజీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, అశోక్ కుమార్ గౌడ్, రమేష్ బాబు బండారి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జాంగిర్,పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్,తంగళ్ళపల్లి రవికుమార్,పోత్నక్ ప్రమోద్ కుమార్, కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయ బృందం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.ా

# దివ్యాంగులకు వరం అరికపూడి రఘు సేవా ట్రస్ట్

**- గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత అరికపూడి రఘుకు లీడ్ లైబ్రరీ ఘన సన్మానం**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 2(నిజం న్యూస్)పెద్దమనసుతో దివ్యాంగుల కోసం నాలుగు దశాబ్దాలుగా అహర్నిశలు సేవలందిస్తున్న ప్రముఖ సామాజిక సేవాకారుడు అరికపూడి రఘు గారిని నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయం పరిపూర్ణంగా సత్కరించింది. ఈ కార్యక్రమాన్ని లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మరియు శోభారాణి గారి ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సందర్భంగా మాట్లాడుతూ కాసుల రవికుమార్ గారు %-% "రఘు గారు దివ్యాంగుల కోసం అనేక రంగాల్లో సేవలందిస్తున్నారు. చికిత్స, సహాయోపకరణాల పంపిణీ, విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడమే కాక, దివ్యాంగుల స్వాభిమానం పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు" అన్నారు. ఇటీవలి కాలంలో ఆయనకు గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం గర్వకారణమని తెలిపారు.సన్మాన కార్యక్రమంలో రఘు గారికి శాలువా, మొమెంటో అందజేశారు. అనంతరం స్పందించిన అరికపూడి రఘు %-% "లీడ్ లైబ్రరీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు ప్రేరణనిచ్చే కేంద్రంగా మారింది. ఇక్కడికి వచ్చి సందర్శించడం నా జీవితంలో ఓ ప్రత్యేక అనుభూతి" అని అన్నారు.తాను జీవితాంతం దివ్యాంగుల కోసం సేవచేస్తానని, వారికి ఆదర్శంగా నిలవాలనే తపనతో ముందుకు సాగుతానని చెప్పారు.

# సీనియర్ జర్నలిస్టు కర్నె రవికి ఘన నివాళి

**- మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్**





సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు2,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందినసీనియర్ జర్నలిస్ట్ కర్నె రవికుమార్,30వ వర్ధంతి వేడుకలను ఆయన స్మారకం వద్దఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,ఆయన కుటుంబ సభ్యులువిచ్చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈకార్యక్రమంలో ఆయన అభిమానులు,స్నేహితులుపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీహరి,ఏర్పుల అంజమ్మ,నాయకులు రాచకొండ రవి,కొండగిరి,శ్రీరాములు నరసింహ,వడ్డేపల్లి రాములు సాగర్,పాశం కృష్ణ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,లారీ బిక్షం, ఉప్పల శ్రీను,గుండమల్ల సతీష్,చిలువేరు ముత్యాలు,వెంకులు,శంకర్,ఎర్రోళ్ల లింగస్వామి,బొమ్మనగొని రమేష్,పత్రికా విలేకరులు,అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదవాడి ఇంటి నిర్మాణ కలని నెరవేరుస్తున్న శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి



జడ్చర్ల ఆగస్ట్2, (నిజం చెపుతాం శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డుకు చెందిన ప్రజలకు 16 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిసంతోషంతో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తు ఎల్లప్పుడూ మీరు చేస్తున్న అభివృద్ధికి అండగా ఉంటామంటూ హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీ ప్రజలుపేదవాడి అభివృద్ధి యే లక్ష్యంగా పనిచేస్తున్న అనిరుద్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసిన చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సింహులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నిత్యానందం మాజీ సర్పంచ్ బుక్కా వెంకటేశం కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ , మీనాజోదీన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుంగ రఘు రవీందర్ అజ్జు బాయ్ మరియు ఇతర నాయకులు 26వ వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది.

# చట్టాలపై అవగాహన సదస్సు

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజని**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 02 (నిజం చెపుతాం)శనివారం వనపర్తి జిల్లా లోని అమరచింత మండల బాలుర ఉన్నత పాఠశాల లో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ముఖ్యఅతిథిగా వి.రజని హాజరయ్యి మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు వంటి పదార్థాల కు దూరంగా ఉండాలని డ్రగ్స్ నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు, మైనర్ లు లైసెన్స్ లేనిదే వాహనాల ను నడపరాదని మోటార్ వెహికల్ చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. లైంగిక వేధింపులకు గాను పోక్సో చట్టం గురించి వివరించారు. కార్యక్రమం లో భాగంగా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున న్యాయ సలహాల ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవలసినది గా కోరారు.కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీదేవి, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణమ్మ,మరియు ఉపాధ్యాయులు

# ఉదండాపూర్ నిర్వాసితులకు రూ. 175కోట్లు మంజూరు

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల ఆగస్టు 2 (నిజం చెపుతాం) గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఉదండాపూర్ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం 175 కోట్ల రూపాయల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని విడుదల చేసిందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఇవాళ ఆయన జడ్చర్లలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ నెలలోపు మిగిలిన అన్ని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలను కంప్లీట్ చేస్తామని చెప్పారు. రైతుల, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏకకాలంలో 175 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఉదండాపూర్ నిర్వాసిత గ్రామాల ప్రజలకు సామూహిక భోజనాలను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు.సమావేశంలో మున్సిపల్



చైర్మన్ కోనేటి పుష్పలత, సీనియర్ నాయకులు బాద్మీ శివకుమార్, పట్టణ అధ్యక్షుడు మినాజ్, నిత్యానందం పాల్గొన్నారు.

# ఆగస్టు 5 నుంచి 8 వరకు,కలెక్టరేట్ లో ఆధార్ సవరణ నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

రామగుండం ఆగస్టు2, (నిజం న్యూస్) ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు ప్రత్యేక క్యాంపు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ ఆవరణ లో ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం మరియు డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్,డేట్ ఆఫ్ బర్త్, పేరు...)50 రూ. రుసుము చెల్లించాలని కలెక్టర్ తెలిపారు.నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు కావాల్సిన ధృవ పత్రములు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేయబడిన బర్త్ సర్టిఫికెట్,తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా,పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని, ఆధార్ కార్డు లో పేరు అక్షరాల సవరణ,పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా పాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని,పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్,పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని,పూర్తిగా పేరు మార్పు కోసం గెజిట్ చేసి, ఉండాలని,ఆధార్ కార్డు లో డేట్ ఆఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్,21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్ పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు లో సవరణలు లేదా కొత్త ఆధార్ కార్డు దరఖాస్తు కొరకు తమ ఒరిజినల్ ధృవ పత్రములు తప్పనిసరిగా తీసుకొని రావాలని,కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు ను ప్రజలు,ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ఆగస్టు 31న పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం

జడ్చర్ల ఆగస్టు2, (నిజం చెపుతాం) బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 31న పట్టణంలోని చంద్ర గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం ఉంటుందని కమిటీ అధ్యక్షుడు రవిశంకర్ వెల్లడించారు. శనివారం హైస్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 27 28 29 తేదీల్లో శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా నిర్వహించే సన్నాహక సమావేశానికి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.శతాబ్ది ఉత్సవాలకు సంబంధించి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పూర్తి సహకారం అందిస్తున్నారని స్పష్టం చేశారు. 1925లో ప్రారంభమైన పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం మూడు భాషల్లో బోధన కొనసాగుతుందని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న మూడవ పాఠశాలగా అభిప్రాయపడ్డారు. బడి రుణం తీర్చుకునేందుకు ప్రతి పూర్వ విద్యార్థి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉన్నారని దేశ విదేశాల్లోనూ పేరు ప్రఖ్యాతలు గాంచారని తెలిపారు.అలాంటి హై స్కూల్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం అందులో భాగస్వామ్యం కావడం వరమన్నారు. ప్రధానోపాధ్యాయులు చంద్రకళ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసుకుందామని అందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. సమావేశంలో శతాబ్ది ఉత్సవ కమిటీ ప్రధాన






కార్యదర్శి రమణాచార్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, ఉపాధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, పెద్ద బాలకృష్ణ ఆకుల వెంకటేష్ జీనురాల సత్యం, టైటాన్స్ సత్యం, శ్రీనివాస్ చారి, జయప్రకాష్, ప్రకాష్, సంతోష్ చారి, కార్యనిర్వహణ కార్యదర్శి కంచుకోట ఆనంద్, రాఘవేందర్ గౌడ్, ఉపాధ్యాయులు సునీల్ పాల్గొన్నారు.

# ఎన్‌సిసి శిబిరంలో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**- పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం**

**-సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది**

**- డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 2(నిజం న్యూస్)వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలోని కంబెండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ %-% 6 లో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ క్యాంప్‌ను కల్నల్ ఎస్.ఎస్. రామదురై నేతృత్వంలో విజయవంతంగా నిర్వాహించుకొని పది రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల కు చెందిన 9 మంది విద్యార్థులు పాల్గొని, వివిధ రంగాల్లో తమ సామర్థ్యాన్ని చాటారు. ముఖ్యంగా డ్రిల్ పరేడ్, సెక్షన్ ఫార్మేషన్, యుద్ధ విన్యాసాలు, ఫీల్డ్ క్రాఫ్ట్, షాక్ క్లాసులు, రిపబ్లిక్ డే స్పెషల్ ట్రైనింగ్ వంటి విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగాచైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ...మా



విద్యార్థులు కేవలం పాఠశాల విద్యలోనే కాదు, జాతీయ స్థాయిలో భద్రతా వ్యవస్థకు అవసరమైన శిక్షణలోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. ఎన్సీసీ శిక్షణ ద్వారా వాళ్లలో నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జాతీయత పట్ల గౌరవం పెరిగింది అని ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులు ఆయుధ వినియోగం, వ్యూహాత్మక దాడుల విధానాలు, శత్రు శిబిరాల ధ్వంసం వంటి ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను కూడా పొందరిని.మా పాఠశాల విద్యార్థులు ఎన్ సి సి లో ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడేట్స్ తో సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది చైర్మన్ చింతల నరేందర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్,జుబేధ ఖాన్ ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# తల్లి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**- శ్రీ వెంకటేశ్వర ఆలయంలో తల్లి పట్ల గౌరవం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.**

జడ్చర్ల ఆగస్టు 2 (నిజం చెపుతాం)"తల్లి ఆశీర్వాదమే నా బలం" మాతృమూర్తి జన్మదినాన భావోద్వేగమైన స్పందన నియోజకవర్గ శాసనసభ్యులుజనంపల్లి అనిరుధ్ రెడ్డి , తన మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆమెతో కలిసి జడ్చర్ల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థాన పురోహితులు అభిషేకం మరియు ఆశీర్వచన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారుల నుంచి తీర్థప్రసాదం స్వీకరించారు.మాతృమూర్తి ఆరోగ్యమే తన జీవిత విజయాలకు ఆధారం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు."తల్లి ఆశీర్వాదమే నా బలం" ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ,"తల్లిదండ్రులు మనకు భౌతిక స్వరూపంలో దేవతలే. అమ్మ ఆశీస్సులతోనే నేడు నేను ప్రజాసేవలో నిలవగలిగాను. ఈ పుట్టినరోజు, ఆమెకు కృతజ్ఞతలు తెలపటానికి, దేవుని ఆశీర్వాదం తీసుకునేందుకు గొప్ప సందర్భంగా నిలిచింది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సోదరుడు దుష్యంత్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# రాజ్యాంగ పరిరక్షణ, జాతీయ న్యాయవాద సదస్సుకు,హాజరైన రామగుండం న్యాయవాదులు..

రామగుండం ఆగస్టు 2, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన మేడారం సాయి చందు కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ క్రిమినల్ కోర్టుల క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి జాతీయ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ మనవి సింగ్ రాజ్యసభ సభ్యుల ఆధ్వర్యంలో..ఢిల్లీలో నిర్వహించిన జరిగినజాతీయ కాంగ్రెస్ లీగల్ సేల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ న్యాయవాద సదస్సుకు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా.. న్యాయవాది సాయి చందు మాట్లాడుతూ...నేను మన మండలం గ్రామం పేరు కోసం ఢిల్లీ లో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ జాతీయ న్యాయవాద సదస్సుకు హాజరుకావడం చాలా ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమం జాతీయ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ మన్విసింగ్ రాజ్యసభ సభ్యుల ధ్వర్యంలోనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే,పార్లమెంట్ ప్రతిపక్ష నాయుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సేల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో 150 న్యాయవాదులు హాజరు కావడం జరిగిందని,అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామవాసి కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ సాయిచంద్(క్రిమినల్ కోర్టుల క్రీడలు,సాంస్కృతిక కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో మాధకద్రావ్యాలు, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు...

బయ్యారం:ఆగస్టు.02.(నిజం చెపుతాం)బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను, సైబర్ క్రైమ్ మోసాల పట్ల అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా, మంచి పౌరులుగా ఎదగాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజమణి,ఎన్ఎస్ఎస్ పిఓకె సంతోష్,అధ్యాపకులు ఏవిఎన్ రాజు,




కుమారస్వామి,స్నేహ,వెంకటలక్ష్మి,రాములు, బిక్షం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యవతి అమ్మ ఇది నీ అడ్డా కాదమ్మా...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాణోతు రమేష్ నాయక్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 02 నిజం న్యూస్ డోర్నకల్ గడ్డ, కాంగ్రెస్ పార్టీ అడ్డా. ఇద్ది ఎవర్ని అడిగిన చెప్తారు. నువ్వు డోర్నకల్ నియోజకవర్గం లోనీ ఏ మండలానికైనా, ఏ ఊరికైనా పోదాం, నేను వస్తాను, మీరు మంత్రిగా ఉండి ఎం పని చేశారు, ఏ ఊరిని డవలప్ చేశారు. . మీరు మా ఎమ్మెల్యే గురించి, మా ప్రభుత్వం గురించి మాట్లాడేది?. మీకు మాట్లాడే అర్హత లేదు.పేద ప్రజలకు ఇళ్ళు ఇచ్చిన్నాము. రేషన్ కార్డు ఇచ్చిన్నాము.,రుణమాఫీ చేశాము, మహిళలకు ఉచిత బస్సు ఇచ్చిన్నాము. మీకు అనుమానం ఉంటే బస్సు ఎక్కి చూడ్డండి. అంతే కానీ పనికిరాని మాటలు మాట్లాడకండి. మా ఎమ్మెల్యే శ్రీ రామచంద్రుడు.ప్రతి ఊరి కాంగ్రెస్ కార్యకర్తలకి 5లక్షల నుండి పది లక్షల పని ఇచ్చి ఆదుకున్నారు. మీరు ఒక కార్యకర్తలకి పని ఇచ్చినట్టు నిరూపించండి. మీరు చేసింది. కేవలం కెసిఆర్ ఇంట్లో పని చేసి మీ పదవిని కాపాడుకున్నారు తప్ప!మీరు సంపాదించుకున్నారు తప్ప!ఈ డోర్నకల్ నియోజకవర్గం లో చేసింది ఏమి లేదు.మా ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ని ఈ డోర్నకల్ నియోజక వర్గానికి దేవుడు ఇచ్చిన వరం. వృత్తిలో వైద్య రూపంలో దేవునిలాగా, రాజకీయాల్లో ప్రజల సేవకునిలాగా పని చేస్తున్నారు. మీకు ఈ డోర్నకల్ నియోజకవర్గంలో డిపాజిట్ కూడా దక్కదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రమేష్ నాయక్, బోడ రవి, శ్రీను శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలతోనే మానవ మనుగడ

తొర్రూరు ఆగస్టు 02(నిజం చెప్పుతాం) వర్షాలు కురిస్తేనే మానవ మనుగడ సాధ్యమని వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని వెలికట్ట శివారు వికాస్ హైస్కూల్ లో రెయినీ డే కార్యక్రమం నిర్వహించారు.వరుణుడు కరుణించి వాన కురిపించాలని కోరుతూ విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.రంగుల గొడుగులు, రెయిన్ కోట్లు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ...వర్షాలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, వర్షాలు పంటలకు, జంతువులకు, పర్యావరణానికి అవసరమన్నారు. వర్షాలు లేకపోతే వ్యవసాయం దెబ్బతింటుందని, త్రాగునీటికి కొరత ఏర్పడుతుందన్నారు. పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు,వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడే చలో తొర్రూరు సన్నాక సదస్సు విజయవంతం చేయండి

తొర్రూరు ఆగస్టు 02 (నిజం చెప్పుతాం) విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో తోరూర్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. విహెచ్పిఎస్ మహబూబాద్ జిల్లా నాయకులు భూక్య వెంకన్న నాయక్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా నాయకులు బచ్చలి,వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ తోరూర్ మండల ఇంచార్జ్ మంద యాకమల్లు మాదిగ, పాల్గొని మాట్లాడుతూ.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చేయూత ఆదివారం రోజున తొర్రూర్ స్థానిక విశ్రాంతి భవనంలో జరిగే సభకు అధిక సంఖ్యలో పాల్గొని పెన్షన్ దారులు సన్నాక సదస్సు పాల్గొని విజయవంతం చేయగలరు.పెన్షన్ దార్ల మహాగర్జన ఆగస్టు 13న చలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి



విహెచ్పిఎస్ నాయకులు జాటోత్ మల్సూర్ నాయక్ గద్దల అంజయ్య బచ్చలి యాకయ్య యాదవ సంఘం నాయకులు బుర్రి సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# వీధి పండ్ల కూరగాయల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలి- గూడూరు సందీప్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 2(నిజం న్యూస్) భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు మెమోరండం ఇవ్వడం జరిగింది ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుపైన వీధి వ్యాపారం చేస్తున్న పండ్ల మరియు కూరగాయల దుకాణాలకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలని అట్టి షాపులను కోర్టు ప్రహరీ గోడను ఒక పది ఫీట్లు సెట్ బ్యాక్ జరిపి ఇవ్వడము లేదా నిరుపయోగంగా ఉన్న అగ్రికల్చర్ గోదాముల దగ్గరికి మార్చడమైన లేదా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఉన్న పహరి గోడను సెట్ బ్యాక్ చేసి ఇవ్వడం లేదా బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా స్థలాన్ని పండ్ల షాపుల వారికి కేటాయించి వారి జీవన ఆధారం కోల్పోకుండా శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా, మరియు కూరగాయల వ్యాపారనికి సంబంధించిన వీధి వ్యాపారుల అందర్నీ కూడా ఒక దగ్గరికి తీసుకువచ్చి అంగడిలో ఏర్పాటు చేసినటువంటి బిల్డింగ్ లో వారికి స్థలం కేటాయించి వీధి వ్యాపారులను రోడ్డు మీద పడకుండా చూడాలని కోరడం జరిగింది ,అంతేకాక దుకాణ సముదాయంలో మీరు చేసే సెట్ బ్యాక్ ఏదైతే ఉందో ధనవంతుల మరియు రాజకీయ ఒత్తుదులకు లొంగకుండా చేయాలని కోరడం జరిగింది ఎలాంటి రాజకీయ ఒత్తులు లేకుండా మీరు కంకణ బద్దులై ఉ



న్నటువంటి ఈ కార్యక్రమాన్ని నర్సంపేట రూపురేకలు మరియు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునికరంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ సీనియర్ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కార్యదర్శి చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి నిశాంత్ యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆగస్టు 4న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

**- ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే వరకు సిపిఐ పోరాటం ఆగదు**

**- సంఘీభావం తెలిపిన కన్జ్యూమర్ ఫోరం అడ్వకేట్స్ జేఏసీ లెక్చరర్స్ ఫోరం**

**- చివరి రోజు రిలే నిరాహార దీక్ష ను ప్రారంభించి ప్రసంగిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,జులై,2 (నిజం చెప్తా%శీ% న్యూస్)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గత 3 మూడు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు చివరి రోజు సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రారంభించి అనంతరం బి విజయ సారథి మాట్లాడుతూ ఓసి క్లబ్ ప్రభుత్వం సాధించుకునేంతవరకు సిపిఐ పోరాటం ఆగదన్నారు ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి పెంచేందుకే ఆగస్టు 4 న సిపిఐ చలో కలెక్టరేట్ ముట్టడిని చేస్తున్నామని తెలిపారు ఈ కలెక్టరేట్ ముట్టడికి వందలాదిగా సిపిఐ శ్రేణులు ఈ ప్రాంత ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ చొరవచూపి ప్రభుత్వం తో మాట్లాడి క్లబ్ ను స్వాదినం చేసుకునే ప్రయత్నం చేయాలన్నారు జిల్లా కలెక్టర్ దృష్టికి గతంలో తీసుకువెళ్లామని ఇప్పటికైనా కలెక్టర్ గారు అధికారులు ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు స్వాధీనం చేసుకొని బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని ఈ ప్రాంతంలో ప్రజలు కోరుకుంటున్నారన్నారు ఎడ్యుకేషనల్ హబ్ కళాక్షేత్రం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇలాంటి యువతి యువకులకు ఉపయోగపడే రీతిన క్రీడాకారులకు ఉపయోగపడే రీతిన స్వాధీనం చేసుకొని నిర్మించాలని తెలిపారు ఈ సందర్భంగా రిలే దీక్షలకు మద్దతు




తెలిపిన కన్జ్యూమర్ ఫోరం నాయకుడు మైస శ్రీనివాస్ అడ్వకేట్స్ జేఏసీ నాయకుడు మామిడాల సత్యనారాయణ లెక్చరర్స్ ఫోరం నాయకుడు నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఐ చేసే పోరాటాలు ప్రజల కోసమే అన్నారు ఈ ప్రాంతంలో ప్రజల కోసం కొట్లాడేది సిపిఐ నే అన్నారు సిపిఐ చలో కలెక్టరేట్ ముట్టడికి తమ మద్దతు తెలిపి పాల్గొంటామని తెలిపారు బి. అజయ్ సారథి రెడ్డి నేతృత్వంలో ఈ ప్రాంతంలో ఉద్యమాలు ఉధృతంగా చేస్తున్నరన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు కన్జ్యూమర్స్ ఫోరం నాయకుడు మైస శ్రీనివాస్ లెక్చరర్స్ ఫోరం నాయకుడు నీలం వెంకటేశ్వర్లు అడ్వకేట్ సంఘం నాయకుడు మామిడాల సత్యనారాయణ పెరుగు కుమార్ రేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి నర్రా శ్రావణ్ మంద శంకర్ పురం భాగ్యలక్ష్మి బేతమల్ల శ్రీనివాస్ తండా శ్రీనాథ్ భీమరాజు వెంకన్న మంద శ్రీను ఎండి రఫీ ఏర్రోజు పద్మ మిర్యాల మల్లికార్జున్ సుభద్ర రాజు గాదం శ్యాంప్రసాద్ యాదవ్ డి రమేష్ పుల్లకందం రమేష్ భాష మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్‌గా ఎంపికైన ఆటో డ్రైవర్ కుమార్తె..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 2:-ఏపీ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో అమలాపురం రూరల్ మండలం తాండవపల్లికి చెందిన జల్లి నాగమణి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యింది. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో 107 మార్కులు సాధించింది.జల్లి సర్దార్ బాబు, దమయంతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు కాగా తండ్రి సర్దార్ బాబు స్థానికంగా ఆటో డ్రైవరుగా జీవనం సాగిస్తున్నాడు. ఆటో కష్టంతోనే పెద్ద కుమార్తె నాగమణిని డిగ్రీ వరకు చదవించగా పోలీస్ యూనీఫామ్‌పై ఉన్న మక్కువతో పోలీస్ అవ్వాలన్న లక్ష్యంతో కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమయినట్లు నాగమణి తెలిపింది. తనకు



సమీప బంధువు అయిన అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీసీఆర్బీ ఎస్సైగా విధులు నిర్వహిస్తోన్న అర్జమ్మ ఆదర్శంగా తీసుకునే తాను పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు ప్రయత్నించానని, తొలి ప్రయత్నంలోనే విజయం సాధించినట్లు సంతోషం వ్యక్తం చేసింది. తనకు సహకరించిన అమలాపురం బీబీసీ ఇనిస్టిట్యూట్ రత్నప్రసాద్‌కు, ఏ ఎస్పీ మోకా సత్తిబాబు, తన తల్లి తండ్రులు, పెదనాన్న సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపింది. ఇదే స్పూర్తితో ఎస్సై పరీక్షలకు సిద్ధమవుతానని విజేత నాగమణి స్పష్టం చేసింది.. కానిస్టేబుల్ గా ఎంపికైన నాగమణి ని పలువురు అభినందించారు.

# పాకిస్థాన్‌తో అమెరికా సంబంధాలు...

భారత్‌తో స్నేహంగా ఉంటూనే, మరోవైపు పాకిస్థాన్‌తో అమెరికా సత్సంబంధాలు నెరపడంపై కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉండే అమెరికా వల్ల భారతదేశానికి ఎలా మేలు జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని తప్పుబడుతూ ఆయన శనివారం పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తు ల ఆహ్వానం

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి ఎం.నరసింహస్వామి**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్ ఆగష్ట్.02( నిజం చెప్తాం న్యూస్ )2025-26 సంవత్సరముకు గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట్) లో ఒకటవ తరగతి ప్రవేశాల కోసం మహబూబాబాద్ జిల్లా లో ఆసక్తి గల యస్.సి విద్యార్థులు ఈ నెల 01/08/2025 నుండి దరఖాస్తులు తీసుకోని 08/08/2025 తేది వరకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి మహబూబాబాద్ కార్యాలయం నందు సమర్పించవలెనని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి ఎం.నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తు ఫారములను పరిశీలించి అందులో అసంపూర్ణంగా ఉన్న దరఖాస్తు ఫారము తిరస్కరించబడునని, ఆదాయం గ్రామీణ ప్రాంతాలవారు రూపాయలు 1,50,000/- పట్టణ ప్రాంతాలవారు రూపాయలు 2,00,000/- కలిగి ఉండవలెననియస్.సి విద్యార్థిని/విద్యార్థులకు జనన తేది 01-06-2018 నుండి 31-05-2019 మద్య జన్మించి ఉండవలెనని



అన్నారు. కులం, ఆదాయం, నివాసం,జనన ధ్రువికరుణ పత్రం, మరియు తెల్ల రేషన్ కార్డ్, ఆదార్ కార్డ్, పాస్ ఫోటో లతో దరఖాస్తు చేయాలి. (డ్రా లో సీట్ వచ్చిన విద్యార్థికి స్కూల్ నందు హాస్టల్ వసతి కల్పించబడదు).దరఖాస్తు ఫారములు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి మహబూబాబాద్ కార్యాలయం నందు కార్యాలయ పని వేళలో లభించునని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు... గుంతలు పూడ్చారు






**-హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు,ప్రజలు**

చర్ల,ఆగస్టు2(నిజం చెపుతాం)నిజం న్యూస్ కథనంతో ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు.మండల పరిధిలోని గుంపెనగూడెంలో గల చర్ల- భద్రాచలం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చారు.నిత్యం వందలాది వాహనాలు తిరిగే ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రజలు నానా ఇబ్బందులూ ఎదుర్కొంటున్నారు అనే విషయాన్ని గ్రహించిన నిజం న్యూస్ ప్రతినిధి జూలై 28న నిజం న్యూస్ పత్రిక ఇసుక లారీలు తాకిడి..రహదారులు ధ్వంసం అనే కథనాన్ని ప్రచురించింది.అయితే ఈ కథనం అధికారుల్లో చలనం తీసుకువచ్చిందనే చెప్పాలి. వెంటనే స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చర్యలకు పూనుకున్నారు.శనివారం గుంతలు ఏర్పడిన ప్రదేశాన్ని కాంక్రీటు తో పూడ్చారు.దీంతో ప్రజలు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రజా సమస్యను గుర్తించి ప్రత్యేక కథనం ద్వారా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేసిన నిజం న్యూస్ ప్రతినిధిని ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.నిత్యం ప్రజల సమస్యలు గుర్తించి ప్రత్యేక కథనాలు అందించడంలో నిజం న్యూస్ ముందు వరుసలో ఉంటుందని కితాబిచ్చారు...

# ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నీలకు శ్యామ్ విరాళం..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్ట్ 2:- కాకినాడలో జరుగుతున్న 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు, ఆర్మీ నియమక ర్యాలీ నిర్వహణకు కాకినాడ ప్రముఖ పోటీ పరీక్షల శిక్షణ సంస్థ శ్యామ్ ఇనిస్టిట్యూట్ 1లక్ష విరాళం అందజేసింది. ఈ మేరకు శనివారం కాకినాడ కలెక్టరేట్లో శ్యామ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ జి శ్యామ్, డైరెక్టర్ శైలజా శ్యామ్ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి 1లక్ష చెక్కును అందజేశారు. ఇటీవల విడుదలైన కానిస్టేబుల్-2025 ఫలితాలు స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో పాటు 6014 పోలీసు ఉద్యోగులు గాని 4005 పైగా పోలీస్ ఉద్యోగాలు శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు విజయం సాధించడం పట్ల శ్యామ్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ప్రత్యేకంగా



అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి జయంతి వేడుకలు

మచిలీపట్నం, ఆగస్టు 2,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య 149 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో,స్వచ్ఛంద సంస్థల నేతృత్వంలో పింగళి జయంతి వేడుకలను నిర్వహించారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పింగళి చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా మాట్లాడుతూ మన జాతీయ పతాకంను రూపొందించిన వ్యక్తి కృష్ణా జిల్లా వాసి కావడం మన అదృష్టమని అన్నారు.పింగళి బందరులోని ఆంధ్రజాతీయ కళాశాలలో అధ్యాపకునిగా కూడా పనిచేశారని గుర్తుచేశారు.అటువంటి గొప్ప వ్యక్తికి భారత రత్న బిరుదుతో సత్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోకుల శివ,కాగిత వెంకటేశ్వర రావు,లతీఫ్ నిసా,తదితరులు పాల్గొన్నారు.అజ్మీర్ బాబా ...మచిలీపట్నంలో నీ అజ్మీర్ బాబా సేవాసమాజం ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య 149 వ జన్మదిన వేడుకలు



ఘనంగా నిర్వహించారు.పింగళి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పింగళి రూపొందించిన జాతీయ పతాకంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు.మహాత్మా గాంధీ వంటి గొప్ప వ్యక్తులు పింగళి రూపొందించిన జాతీయ పతాకాన్ని ప్రశంసించారని గుర్తుచేశారు.అటువంటి గొప్ప వ్యక్తి మన జిల్లా వాసి కావడం మన అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ పీర్,సయ్యద్ బాజీ,కుమార్,ప్రసాద్, బసర్,నితిన్,దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

# పనిమనిషిపై అత్యాచారం కేసు...

పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ బెంగళూరు ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అంతేకాకుండా రూ. 10 లక్షల జరిమానా విధించింది. బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.ఈ అత్యాచారం కేసులో ఇటీవల విచారణ పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోష్ గజానన హెగ్డె, మాజీ ఎంపీని దోషిగా నిర్ధారించారు. నిన్న దోషిగా తేల్చిన సమయంలో, ఈరోజు శిక్ష ఖరారు చేయడానికి ముందు ప్రజ్వల్ రేవణ్ణ కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయస్థానం వెలుపల ఆయన విలపించారు.కేఆర్ నగర్‌కు చెందిన ఓ మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర పోలీస్ స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణ తనపై అత్యాచారం చేశాడంటూ ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది.

# అట్టహాసంగా ప్రారంభమైన 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్





కాకినాడ, జూలై 2 (నిజం ప్రతినిధి): 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్ -2025 పోటీలు కాకినాడ స్పోర్ట్స్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి ముఖ్య అతిధులుగానుబీ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, అసిస్టెంట్ కలెక్టర్ మానీషా, డీఎఫ్వో ఎ.రవీంద్రనాథ్ రెడ్డి, హాకీ ట్రిపల్ ఒలింపియన్ ఆశాంతర్ర లాక్రా, ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత సత్య గీత, హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బి.చాణుక్య రాజు, పిఠాపురం జనసేనా ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు తదితరులు విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత డీఎస్ఏ క్రీడా మైదానంలోని హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ విగ్రహానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్సీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హాకీ పోటీల ప్రారంభోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాతీయ పతాకాన్ని, హాకీ ఇండియా పతాకాన్ని హాకీ ట్రిపల్ ఒలింపియన్ ఆశంత్రా లాక్ర, రాష్ట్ర పతాకాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాల నుంచి ఈ క్రీడల్లో పాల్గొనేందుకు ఇప్పటివరకు వచ్చిన 18 హాకీ జట్లతో ఘనంగా మార్చ్ పాస్ట్ పెరేడ్ జరిగింది. ఆతిథ్యం ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా జట్టు క్రీడాకారిణి లక్ష్మి ప్రసన్న క్రీడా స్పూర్తితో టోర్నమెంట్ ను విజయవంతం చేస్తామని పాల్గొన్న అన్ని జట్లు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహణ్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్ -2025ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి బెలూన్లను ఎగురవేసారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలోని అందరి సహకారంతో జిల్లా అధికార యంత్రాంగం హాకీ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాకినాడ పట్టణం అనేక పేరు ప్రత్యేకలతో అత్యంత సుందరమైనద్నారు. 12 రోజులు పాటు జరిగే ఈ పోటీలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడా జట్టుల సహాయకులకు అధికారుల వివరాలను అందించడం జరిగిందన్నారు. ఎటువంటి వైద్య, భద్రత పరమైన అత్యవసర పరిస్థితులు ఏర్పడిన నిత్యం అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులందరికి స్వాగతం పలుకుతూ, మంచి క్రీడా స్పూర్తితో ఈ పోటిలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. టోర్నమెంట్ నిర్వహణలో వివిధ అంశాలను స్పాన్సర్ చేస్తూ ఆర్థిక సహకారాన్ని అందించిన కార్పొరేట్, వ్యాపార, పారిశ్రామిక సంస్థలు అన్నిటికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు, డీఎస్డీఓ బి.శ్రీనివాస కుమార్, సెట్రాజ్ సీఈవో కెవిస్వి.కాశీ విశ్వేశ్వరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి డీడీ డి. నాగార్జున, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు,స్పాన్సర్ వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# బాపట్ల మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ తొలి విడత కార్యక్రమాంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం) అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథక ప్రారంభోత్సవానికి బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగిసేన నరేంద్ర వర్మ రాజు బాపట్ల మార్కెట్ యార్డ్ లో పాల్గొని,రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శి లో కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ఇచ్చిన మాట మేరకు రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ. 20 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అని,మొదటి విడతగా కేంద్రం ఇచ్చిన రూ. 2 వేల తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలు జత చేసి మొత్తం ఏడు వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని,ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 రైతులకు లబ్ది చేకూరనుంది. ఇప్పటికే ఈ పథకం కోసం 2,342 కోట్ల రూపాయాలను ఇప్పటికే విడుదల చేయటం జరిగిందని, ఎవరైనా రైతులకు అనుకోకుండా సాంకేతిక కారణాలు వల్ల లేట్ అయితే 155251 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. అలాగే బాపట్ల నియోజకవర్గం లో 18,385 మంది రైతులకు 12.39 కోట్ల రూపాయలు ఈ పథకం కింద అందిస్తున్నామని తెలిపారు.అన్నదాతతోనే దేశ ప్రగతి సాధ్యమని నమ్మిన పార్టీ టీడీపీ అని, అందుకే పార్టీ జెండా లోనే నాగలి గుర్తు ఉంటుందని అన్నారు.90 శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ అందిస్తున్నాం అని,యంత్ర పరికరాలు, రైతు రథాలను సబ్సిడీతో ఇచ్చామని,కానీ గత ప్రభుత్వం వీటన్నింటినీ రద్దు చేసింది అని ఆయన తెలిపారు.రైతులకు పెట్టుబడి సహాయం కింద 12,500 ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం కేవలం 7,500 మాత్రమే ఇచ్చిందని, గత ప్రభుత్వ కాలంలో ధాన్యం డబ్బులు కోసం రైతులు రొడ్డెక్కి ఉద్యమాలు చేసిన పరిస్థితులు చూసామని,కానీ కూటమి ప్రభుత్వం 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నాం అని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 1,674 కోట్లను కూటమి ప్రభుత్వమే చెల్లించిందని కూడా చెల్లించింది. రాష్ట్ర చరిత్రలోనే 18 ఏళ్ల తర్వాత మొదటిసారి ప్రాజెక్టులన్నీ జులై నెల నాటికే నిండిపోయాయి అని,సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపాదికన కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు అలాగేఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు




తీసుకుంటున్నామన్నారు.కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ వారికి 3,826 కోట్ల రూపాయల రుణాలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.మామిడి, బర్లీ పొగాకు, కోకో, కొబ్బరి, పొగాకు, మిర్చి, టమాటో ఉత్పత్తుల ధరలు పడిపోయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే మార్కెట్లో జోక్యం చేసుకొని రైతులు నష్ట పోకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు.వ్యవసాయంలో డ్రోన్లను ఉపయోగించి రైతులకు ఖర్చు తగ్గించే పని చేస్తున్నామని అన్నారు.ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, టిడిపి బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతి రావు, ఈస్ట్ బాపట్ల సొసైటీ చైర్మన్ తాత హరిచంద్ర ప్రసాద్, జమ్ములపాలెం సొసైటీ చైర్మన్ చెన్నుపాటీ కిషోర్ బాబు మరియు అధికారులు,రైతులు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు,రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూటమి హయాంలో రైతులు సంతృప్తి

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 2: -టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వంలో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. శనివారం కాకినాడ రూరల్ మండలంలోని నేమాం, పండూరు, తమ్మవరం గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలను సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు అకౌంట్లో ఖాతాలో జమవుతున్నాయో లేదో అని క్షేత్రస్థాయిలో దాసు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో కలిసి మమేకమై వారితో చేలలో కొంతసేపు పని చేశారు. అనంతరం వారితో మాట్లాడారు. ఎన్నికల హామీలో భాగంగా కూటమి ఇచ్చిన వాగ్దానాల మేరకు తల్లికి వందనం, పింఛన్ పెంపు, ఇప్పుడు అన్నదాత



సుఖీభవ, తర్వాత స్త్రీశక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెడుతోందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వంనకు అండగా నిలవాలని ఏసుదాసు కోరారు.

# మెడికల్ కాలేజ్ వాకర్ సమస్యలు పై సాన సతీష్ బాబు స్పందన.

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 2:-కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ లో వాకర్స్ సమస్య నా దృష్టికి వచ్చింది . వెంటనే కాకినాడ జిల్లా కలెక్టర్ శ్యాన్మోహాన్ , కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణు వర్ధన్ తో చర్చించాను . ఈ నెల10 నుంచి మళ్ళీ అదే గ్రౌండ్ లో వాకింగ్ ప్రారంభించుకుందాం . ఈ సారి వాకర్స్ కు ప్రత్యేక ఐడి కార్డ్స్ కూడా జారీచేస్తున్నాం . నేను కూడా మీతో ( వాకర్స్ ) కలిసి వాకింగ్ చేస్తాను . వీలైనన్ని ఐడి కార్డ్స్ అదే రోజు ఇద్దాం .అయితే గ్రౌండ్ ను మరింత శుభ్రంగా ఉంచుకోవాల్సిన భాధ్యత అందరిదీ దీనికోసం మీ నుంచి మంచి సూచనలు ఆశిస్తున్నాను .రంగరాయ గ్రౌండ్%ౌ% కేవలం ఓ మైదానమైతే కాదు, వేల మందికి ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రదేశం.ఇక్కడ వేసే ప్రతి అడుగు%ౌ% నిపుణులైన వైద్యుల మధ్య నడిచే ఒక భరోస లాంటిది ..!. వాకింగ్ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు%ౌ% మనసుకి ప్రశాంతత , శరీరానికి శక్తి మరియు ఆక్సిజన్ లాంటిది



.. ఒక క్రీడాకారుడిగా ఈ అవసరాన్ని నేను గుర్తించగలను . .నా సూచన పట్ల సానుకూలంగా తక్షణం స్పందించిన కాకినాడ జిల్లా కలెక్టర్ శ్యామోహన్ గారికి , రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ , డాక్టర్ విష్ణువర్ధన్ కి ప్రత

# జల వ్యవస్థలను సంరక్షించుకోవాలి

.

**- న్యాయస్థానం ఆదేశాలు అమలు చేయాలి**
**- జేసీ రాహుల్ మీనా**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజంబ్యూరో ( రామరాజు)ఆగస్ట్ 2: జిల్లాలో కబ్జాకు గురైన వివిధ శాఖలకు చెందిన వాటర్ బాడీస్, టాంక్ బెడ్లలో ఆక్రమణలను తొలగించి జల వ్యవస్థలను సంరక్షించేందుకు పటిష్టమైన చర్యలను సమిష్టిగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కోర్టు హాలులో చెరువులు, కాలువలు, డ్రయిన్లు, వాగులు తదితర వాటర్ బాడీస్ సంరక్షణకు ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రాగు, సాగునీటి అవసరాల కొరకు నిర్ధేశించిన వాటర్ బాడీల ఆక్రమణల కారణంగా నీటి నిల్వ, నియంత్రణలు వ్యవస్థలు విచ్చిన్నమై నీటి కొరతతో బాటు, సహజ ప్రవాహాలకు అవరోధాలు ఏర్పడి అవాంఛనీయమైన ముంపు, మురుగు సమస్యలు ఎదురౌతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల నివారణకు సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలను పటిష్టంగా అమలు చేసేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో వాచ్ డాగ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గడచిన మే నెలలో జరిగిన జిల్లా స్థాయి కమిటీ సూచనల మేరకు రికార్డుల ప్రకారం కాకినాడ జిల్లాలో మొత్తం 21,185.95 ఎకరాల విస్తీర్ణంలో 2670 వాటర్ బాడీలు, టాంక్ బెడ్లను ఆర్డిఓలు గుర్తించారని, వీటిలో 327 వాటర్ బాడీలు, ట్యాంకులకు సంబంధించి 1,548 ఎకరాల విస్తీర్ణం ఆక్రమణకు గురైనట్లు ప్రాధమికంగా గమనించినట్లు చెప్పారు. ఇప్పటి వరకూ 2.49 ఎకరాల ఆక్రమణలను తొలగించామని, మిగిలిన ఆక్రమణలను కూడా సత్వరం



తొలగించేందుకు డివిజన్, మండల రక్షణ కమిటీలు చర్యలను ముమ్మరం చేయాలని మీనా ఆదేశించారు. జిల్లాలోని అన్ని వాటర్ బాడీల ప్రస్తుత స్థితిగతులపై ఈ కమిటీలు సమగ్ర పరిశీలన చేపట్టాలని, ఇందుకు సోమవారం నాటికి డివిజన్ స్థాయిలోను, 15వ తేదీ లోపు డివిజన్ స్థాయిలోను రక్షణ కమిటీల సమావేశాలు జరిపి సర్వే నిర్వహణకు షెడ్యూల్ను సమర్పించాలని ఆదేశించారు. రానున్న నెల రోజుల్లో ఈ షెడ్యూల్ ప్రకారం వాటర్ బాడీల పరిశీలన, సర్వేలు పూర్తి చేసి, వాటి విస్తీర్ణం, హద్దులను, ఏ శాఖకు చెందినవో వివరాలు ప్రకటిస్తూ అన్ని వాటర్ బాడీల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే నిర్ధారణ అయిన ఆక్రమణలకు సంబంధించి కబ్జాదారులకు నోటీసులు జారీ చేసి, ఆక్రమణల తొలగింపుకు చట్టప్రకారం చర్యలు చేపట్టాలనిజేసీ మీనా ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జె వెంకట్రావు, డిపిఓ వి రవి కుమార్, పెద్దాపురం ఆర్డిఓ కె శ్రీరమణి, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, కాలుష్య నియంత్రణ మండలి, కుడా, డ్రైనేజి, మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిశ్రమల కేంద్ర భవనాన్ని పరిశీలించిన- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ, ఆగస్ట్ 2 (నిజం ప్రతినిధి):కాకినాడ రూరల్ మండలం రమణయపేట ఇండస్ట్రీ ప్రాంతంలో నిర్మాణ దశలో నిలిచిపోయిన జిల్లా పరిశ్రమల కేంద్ర భవనాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పరిశ్రమలు, ఏపీఐఐసీ ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. భవనంలోని లోపలి భాగాలను పరిశీలించారు. భవన నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమైంది నిలిచిపోవడానికి గల కారణాలను అధికారులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా యువజన సర్వీసుల శాఖ సెట్రాజ్ కార్యాలయాన్ని, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిశ్రమల కేంద్రానికి సంబంధించిన భవనం గత ఐదేళ్లుగా వివిధ కారణాల చేత నిర్మాణం పనులు పూర్తికాలేదన్నారు. నిరుపయోగంగా ఉన్న జిల్లా పరిశ్రమల కేంద్రం భవనాన్ని.. సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని ఈ భవనం పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకురావడానికి దాదాపుగా రెండు కోట్ల రూపాయల వపనులు చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ మండలం ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఇటువంటి మంచి భవనం అందుబాటులోకి వస్తే పారిశ్రామికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనిపై అధికారులతో చర్చించి, త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఏ రమణారెడ్డి, సెట్రాజు సీఈవో కేఎస్వీ. కాశీ విశ్వేశ్వర రావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణదానం కు సహకరించండిన్న ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ పిలుపుకు స్పందన

బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ వైద్యశాల నందు రక్త దానం చేసిన బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు. మరియు బహుజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శీలం రోజన్ బాబు. ఈ సందర్భంగా రోజన్ బాబు మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చు అని ఆయన తెలిపారు. అలాగే గుదే రాజారావు మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం లో ఉన్న ప్రజలకు తెలియజేయడం ఏమనగా మనం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మనం ఇచ్చే రక్తం చాలా ఉపయోగపడుతుంది అని ముఖ్యంగా పేద గర్భిణీ స్త్రీలకు మరియు రోడ్డు యాక్సిడెంట్ అయినవారికి అత్యవసర పరిస్థితులలో రక్తం ఎక్కించుటకు మనం ఇచ్చే రక్తం చాలా ఉపయోగపడుతుంది అని తెలిపారు అలాగే రక్తదానం ప్రాణదానం తో సమానం అన్నారు.అలాగే కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న అందరూ వచ్చి ప్రభుత్వ వైద్యశాలలో రక్తదానం చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన శక్తి జిల్లా అధ్యక్షులు మంచాల ఆనంద్ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

